1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 11 డిసెంబర్ 2023 | www.navatelangana.com

ఆరోగ్యశ్రీ సేవలు రూ.10 లక్షలు వరకు పెంపు



నవతెలంగాణ దుబ్బాక / దుబ్బాక రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబానికి ఆరోగ్య బీమా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు సిద్దిపేట ఆర్డీఓ రమేష్ బాబు, దుబ్బాక మున్సిపల్ ఛైర్ పర్సన్ వనిత, ఎంపీపీ పుష్పలత తెలిపారు. ఆదివారం దుబ్బాక పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వైద్య సాయం పెంపు గోడపత్రికలను డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్, మున్సిపల్ ఛైర్పర్సన్ గన్నెవనిత, ఎంపీపీ కొత్త పుష్పలత, జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డిలతో కలిసి ఆర్డీఓ రమేష్ బాబు ఆవిష్కరించారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బారాస నాయకులు రొట్టె రాజమౌళి, గుండెల్లి ఎల్లారెడ్డి, దేవుని చంద్రయ్య, గన్నె భూంరెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, పల్లె రామస్వామి, పలువురు కౌన్సిలర్లు, ఆరోగ్య శ్రీ ఇంచార్జ్ శ్రీహరి పాల్గొన్నారు.

దేవులపల్లి రమేశ్‌కు సాహిత్య పురస్కారం



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యం, కణిక సాహిత్య, సామాజిక సేవ విద్యారంగ వేదిక హైదరాబాద్‌వారి ఆధ్వర్యంలో సాహిత్య సేవలు అందిస్తున్నందుకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం చెందిన కవి దేవులపల్లి రమేశ్‌కు కణిక కుటుంబ ఆత్మీయ కలయిక, చెత్త బండి పుస్తక ఆవిష్కరణ సభలో సాహిత్య పురస్కారం లభించింది. కణిక అధ్యక్షురాలు రమదేవి కులకర్ణి, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, డా.నాగేశ్వర శంకరం, నేటి నిజం పత్రిక సంపాదకులు బైసా దేవదాస్, ఐనం పూడి శ్రీలక్ష్మి, సేనధీపతి, జయలక్ష్మి రవీంద్ర భారతి హైదరాబాదులో కవి దేవులపల్లి రమేశ్‌ను సన్మానించి అభినందించారు. దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ తన సేవను గుర్తించి సాహిత్య పురస్కారం అందించినందుకు ఆనందంగా ఉందన్నారు. సాహిత్య పురస్కారం లభించినందుకు కుటుంబ సభ్యులు కవులు అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం కాక ఇతర రాష్ట్రాల కవులు పాల్గొన్నారు.

వైద్య సేవలు వినియోగించుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు దుబ్బాక జెడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి. ఆదివారం దుబ్బాక ఆస్పత్రిలో వైద్యులు అందిస్తున్న సేవలను పేషంట్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం అచ్చుమాయపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ దేవరాజుకు రెండు రోజుల క్రితం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో కుమారుడు జన్మించిన విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి తల్లీబిడ్డల యోగక్షేమాలను సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జెడ్పీటీసీ వెంట సీనియర్ నాయకులు సంఘం ప్రభాకర్, నరేష్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డిని కలిసిన మంత్రి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డిని ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రి కావడం పై ప్రవీణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన ఆర్డీఓ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆదివారం హుస్నాబాద్ ఆర్డీఓ బెన్ శలోమ్ హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షుడు బంక చందు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ పంపిణీ

ఆడపిల్ల బరువు కాదు.. ఆడపిల్ల బహుమానం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డుకు చెందిన అజ్జ అపర్ణ రాజు దంపతులకు తొలి ఆడబిడ్డ జన్మించింది. విషయం తెలుసుకున్న కత్తి కార్తీకగౌడ్ ఆదివారం ఆ పాప పేరు మీద చేసిన రూ.5 వేల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేశారు. ఈ సందర్భంగా కత్తి కార్తీకగౌడ్ మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ తోబుట్టువుగా పంపిణీ చేసిన బాండ్లను నేడు కత్తి కార్తీక అక్క తోబుట్టువుగా మార్పు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో జన్మించిన మొదటి ఆడబిడ్డకు టీం కార్తీక ఫౌండేషన్ ద్వారా రూ.5 వేల ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ స్వప్న రాజిరెడ్డి, గుండవెల్లి ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ అబ్బుల రాజలింగం గౌడ్, మల్లేశంగౌడ్ మల్లేపల్లి మాజీ సర్పంచ్, 15వ వార్డ్ కౌన్సిలర్ పల్లె మీనా రామస్వామి, ఐరేని సాయితేజ గౌడ్ పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవతెలంగాణ సిద్ధిపేట కలెక్టరేట్

ఈ నెల 11వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసి ఎన్నికల కోడ్ ఎత్తివేసినందున సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదు లను స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు.

జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ - దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో దుబ్బాక ప్రైమ్ 9 న్యూస్ రిపోర్టర్ లక్ష్మణచారి తండ్రి ఆంజనేయులుచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కత్తి కార్తీకగౌడ్ ఆదివారం అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అబ్బుల రాజలింగం గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బోస్, ఐరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలు పక్కా

- వాగ్దానాలు కచ్చితంగా అమలు చేస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





నవతెలంగాణ జోగిపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాలను కచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం అందోల్ మండలం జోగిపేట ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో మహాలక్ష్మీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడారు. పదేండ్ల తర్వాత తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి రెండు గ్యారెంటీ హామీలను అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు మహాలక్ష్మీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను ప్రారంభించి మాట నిలబెట్టుకున్నామన్నారు. 100 రోజుల్లో మిగతా నాలుగు హామీలను అమలులోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ఆర్ హయాంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ఏ విధంగా అమలు జరిగిందో అదే విధంగా ప్రస్తుతం రూ.ఐదు నుంచి రూ.పది లక్షల వరకు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకే ఈ పథకం తీసుకువచ్చిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తానని స్పష్టం చేశారు. త్వరలో 50 పడకల ఆసుపత్రి నియోజకవర్గానికి రాబోతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.శరత్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పేదలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్య సేవలు అందుతాయన్నారు. మహాలక్ష్మి పథకం ఎంతో అద్భుతమన్నారు. తెలంగాణ బార్డర్ వరకు ఉచితంగా మహిళలు బాలికలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహను శాలువా, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ప్రభులత, సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్, డి సి హెచ్ ఎస సంగారెడ్డి, మెప్మా పీడీ గీత, ఆర్డిఓ పాండు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎంహెచ్వో గాయత్రీ దేవి, మహిళా నాయకురాలు త్రిష, జడ్పిటిసిలు రమేష్, అపర్ణ, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, రేఖ ప్రవీణ్, డి. శంకర్, రంగ సురేష్, హరికృష్ణ గౌడ్, కే. నాగరాజు, దుర్గేష్, చందర్, కమిషనర్ తిరుపతి, ఎంఈఓ కృష్ణ, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఏ.మానయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, దిలీప్ జోషి, రమేష్, శేషారెడ్డి, మాజీ ఎంపిటిసిలు వెంకటేశం, రమేష్ గౌడ్, యూత్ నియోజకవర్గ, మండల అధ్యక్షులు మల్లేశం, ప్రవీణ్, నాయకులు, శ్రీనివాస్, రవి, శివ, మధు, రాజు, రాజశేఖర్, సంగమేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు

- కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు పెంచాలి
- సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎనుముల రేవంత్‌రెడ్డికి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం కార్మికుల సమస్యల సత్వర పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆదివారం సంగారెడ్డిలోని కేవలం కిషన్ భవన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనం అమలు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మిక శాఖ మంత్రిని ప్రకటించాలని కోరారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ జీఓలను సవరించాలన్నారు. విడుదలైన ఐదు జీఓలకు గెజిట్ జారీ చేసి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల్లో పనిచేసే గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. ఉద్యోగ భద్రత, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. బీడీ పరిశ్రమ రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. బీడీ కార్మికులందరికీ షరతులు లేకుండా జీవనభృతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీల్లోని కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలను పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. ఐకేపీ వీఓఏలకు కనీస వేతనాలు నిర్ణయించి సెర్ప్ ద్వారా ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి. మల్లేశం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్, సిఐటియు నాయకులు శ్రీనివాస్, మల్లేశం, రవి, నాగరాజు, మోహన్, అప్పలనాయుడు, మోహన్, చారి, శ్రీనివాస్ గౌడ్, పాండురంగం, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రారంభం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం
- జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను నిలదీసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

నవతెలంగాణ నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభ కార్యక్రమం ఆదివారం నర్సాపూర్‌లో రసాభాసగా మారింది. నర్సాపూర్ ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవానికి ప్రొటోకాల్ పాటించడం లేదని బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతారెడ్డిని ఆహ్వానించకపోవడం పట్ల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ప్రొటోకాల్ ఎందుకు పాటించడం లేదని అడిషనల్ కలెక్టర్‌ను ఎమ్మెల్యే సునీతారెడ్డి నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని, రాజ్యాంగానికి లోబడి ప్రతి పౌరుడు ప్రొటోకాల్ అనుసరించాలన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభం కార్యక్రమానికి అధికారుల ఆహ్వానం మేరకు వచ్చామన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆగ్రహంతో వెళ్లి పోయారన్నారు. అడిషనల్ కలెక్టర్ రమేష్, కలెక్టర్‌కు ఫోన్‌లో సమస్యను వివరించగా ప్రొటోకాల్ ప్రకారం కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. అధికారుల ఆహ్వానం మేరకు ప్రభుత్వ ఆసుపత్రి బయట ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరు కాలేదు.



నామినేటెడ్ పదవులపై స్థానిక నేతల దృష్టి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న నామినేటెడ్ పదవులపై స్థానిక నేతలు దృష్టి పెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం పది సంవత్సరాలుగా ఎదురు చూసింది. పదవులు ఆశించిన వారి సంఖ్య ఒకరిద్దరు కాదు చాలామంది ఉన్నారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గజ్వేల్, జగదేవపూర్, మర్కుక్, కొండపాక మండల పరిధిలోకి వస్తాయి. ములుగు మండల పరిధిలోని వంటిమామిడి మార్కెట్ చైర్మన్ పదవి పరిధిలో ములుగు, వర్గల్, తూప్రాన్ మనోహరాబాద్ మండలాలు ఉన్నాయి. అంతేకాకుండా నాచారం దేవస్థానం, కొండపోచమ్మ దేవస్థానం నామినేటెడ్ పదవులు ఉన్నాయి. గజ్వేల్ పట్టణంలో ఉమామహేశ్వర దేవాలయం ట్రస్ట్ బోర్డు పదవులు ఉన్నాయి. సీనియర్ నేతలు ఈ పదవులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. 2014, 2023 వరకు తెలంగాణ ప్రభుత్వం ఉండటంతో కాంగ్రెస్ నాయకులు పదవులపై ఆశ పెట్టుకోలేదు. ప్రస్తుతం అధికారం రావడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్లు నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో వారి పరిధిలో ఉన్న నామినేటెడ్ పదవులు తమకే వస్తాయని చెప్పుకోస్తున్నారు. నామినేటెడ్ పదవులు ఎవరికి ఇవ్వాలనేది పార్టీలో అప్పుడే చర్చ ప్రారంభమైంది. పాత కొత్త వారిని సమీకరిస్తూ పదవులు కట్టబెట్టే అవకాశం ఉంది. పార్టీ కోసం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వెంబడి ఉన్న నాయకులను గుర్తించడమే కాకుండా వారికి ఉన్నత స్థాయిలో గుర్తింపు ఇవ్వాలని నర్సారెడ్డి సైతం భావిస్తున్నారు. 9 మండలాల్లో పదవులలో చైర్మన్, వైస్ చైర్మన్, అర్హులైన డైరెక్టర్లను ఇందులో నియమించాల్సి ఉంటుంది. దీనిపై మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఈ నెల 6వ తేది నుంచి మల్లాగుల్లాలు పడుతున్నారు. వచ్చే గ్రామపంచాయతీ, మున్సిపల్, పార్లమెంటు, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో కీలకంగా పని చేసే నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు ఇవ్వాలని భావిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారికి అందలం ఎక్కించాలని నర్సారెడ్డి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే నామినేటెడ్ పదవులపై దృష్టి సారించే అవకాశం ఉంది. అంతేగాక పార్టీలో సీనియర్ నాయకులకు పలు కార్పొరేషన్ల చైర్మన్, డైరెక్టర్‌లకు అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయే అవకాశం ఉంది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అను చరులు నమ్మకస్తులకు ఈ పదవులు దక్కే అవకాశం ఉంది.

రజక సంఘం అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-దుబ్బాక

రజక సంఘం అభివృద్ధికి సంఘ సభ్యుల సహకారంతో కృషి చేస్తానని రజక సంఘం నూతన అధ్యక్షుడు కారంకంటి ఆంజనేయులు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. రజక సంఘం నూతన అధ్యక్షులుగా కారంకంటి ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక సంఘం అధ్యక్షులుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కులబాంధవులకు ఆంజనేయులు ధన్యవాదాలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆంజనేయులు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఆంజనేయులుతోపాటు కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేసేందుకు ముందు ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘం ఉపాధ్యక్షులు కారంకంటి వెంకటేష్, క్యాషియర్ కారంకంటి పవన్,డైరెక్టర్ కంచర్ల లింగం, ప్రచార కార్యదర్శి కంచర్ల నాగరాజు, కార్యవర్గ సభ్యులు, కంచర్ల స్వామి,కంచర్ల మల్లేశం, దొడ్ల శివరాజం, కంచర్ల ప్రవీణ్, కారంకంటి రాజు, రజక సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేపట్టిన మహనీయుడు కేసీఆర్



నవతెలంగాణ-తొగుట

రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ సీఎం కేసీఆర్ అభినందనీయుడని ఎల్లారెడ్డిపేట సర్పంచ్ సిరినేని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ స్థాపించి తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నా రు. 2009 నవంబర్ 29 చావు నోట్లో తల పెట్టి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను ఏకం చేసి తెలంగాణ ప్రకటన చేసే విధంగా ప్రతిన బునాడన్నారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేశారన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని దృఢ సంకల్పంతో అన్ని వర్గాలను సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన కొనసాగించారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎడారిని తలపించేలా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాజెక్టులు నిర్మించి అన్ని జిల్లాలకు సాగు, తాగునీరు అందే విధంగా చేశారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గతంలో తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో ఎన్నోసార్లు రోడ్లపై ధర్నాలు చేసిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తాగునీటి కోసం ఏ ఒక్క మహిళ బయట అడుగు పెట్టడం లేదన్నారు.

హామీని నిలబెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే

- రఘునందన్‌రావుకు గ్రామస్తుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-దౌల్తాబాద్

ఎన్నికల్లో గెలవడం కోసం హామీలు నాయకులు ఇవ్వడం సహజం. గెలిచినా.. ఓడినా హామీలను నెరవేర్చే నాయకులు కొందరే ఉంటారు. దుబ్బాక నియోజకవర్గంలో రఘునందన్‌రావు ఎమ్మెల్యేగా ఓడిపోయినా.. దౌల్తాబాద్ మండలం లోని ఇందుప్రియల్ గ్రామస్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఆదివారం గ్రామంలో ఫ్లడ్‌లైట్స్ ఏర్పాటుతో పాటు యువకులకు, చిన్నారులకు వాలీబాల్, క్రికెట్ కిట్లను అందజేశారు. అనంతరం గ్రామంలో తన సొంత నిధులతో బోర్ మోటార్ వేయించి ప్రారంభించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రీడా సామగ్రి అందించడంపై యువత, గ్రామస్తులు రఘునందన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, గ్రామస్తులు, యువకులు ఉన్నారు.



మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఇమ్రాన్

నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని వైఎస్సార్ సీపీ నంగునూరు మండల కన్వీనర్ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్, బోజు రాములు, జి.చరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సునీతమ్మకు శుభాకాంక్షలు తెలిపిన నర్సింగ్ రాజ్



నవతెలంగాణ-హత్నూర

నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి సునీతా లక్ష్మారెడ్డిని ఆలిండియా సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు సాయమొల్ల నర్సింగ్‌రాజ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తూ.. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ప్రజా నాయకురాలు సునితా లక్ష్మారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటరెడ్డి, నాయకులు, శంకర్, వెంకటేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 13న నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం



నవతెలంగాణ -పటాన్‌చెరు

ఈనెల 13న పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్‌చెరు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతి నిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుంచి చేపడుతున్న పనుల పురోగతి నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనుల రూపకల్పనపై అన్ని విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించనున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్తామన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.



సురేష్ షెట్కార్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

తన విజయంలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎంపీ సురేష్ షెట్కార్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నూతన ప్రభుత్వానికి కల్లుగీత కార్మిక సంఘం అభినందనలు



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన ఆ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీ పథకాలను అమలుతోపాటు.. కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్టు ఉపాధి మెరుగు పరచాలన్నారు. కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయాలన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ఆధారంగా ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు 30 రోజుల లోపు ఇవ్వడం, జనగాం జిల్లాకు పాపన్న జిల్లాగా పేరు మార్చడం, ప్రస్తుతం ఇస్తున్న గీత కార్మికులతో పాటు 50 ఏండ్లు నిండిన ప్రతీ గీతకార్మికునికి 4,000లు చేయూత పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకుంటారని, ప్రతి కల్లు షాప్‌కు ఐదెకరాల భూమి, ఏజెన్సీ ఏరియాలోని కల్లుగీత కార్మికులకు పై సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వం చేపట్టే చర్యలకు సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. త్వరలోనే రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు కలిసి గౌడ కులస్తుల, కల్లుగీతా కార్మికుల సమస్యలను వివరిస్తామన్నారు.



రెండ్రోజుల్లో రెండు గ్యారంటీ పథకాల అమలు

కాంగ్రెస్ పార్టీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి

సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండ్రోజుల్లోనే.. రెండు గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపించదని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి అన్నారు. సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని బొల్లారం గాంధీ విగ్రహం సర్కిల్‌లో కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. టపాసులు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఫ్రీ పాసులు కల్పించారు. ఈ సందర్భంగా పుల్లగూర్ల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు ఐక్యంగా ముందుకు సాగాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉండేందుకు కాంగ్రెస్ నేతలంతా ఒక్కటై.. ఐక్యంగా ముందుకు సాగాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు శివసాయి జెట్లింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చాలన్నారు. బొల్లారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలందరూ ఒక్కటై ముందుకు సాగి పార్టీని పటిష్ట పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే హ్యాట్రిక్ గెలుపుతో యువకుల పాదయాత్ర

నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే జీఎంఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం పట్ల.. జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధి కిష్టయ్యపల్లి యువ నేతలు నరసింగరావు, వెంకటేష్‌లు ఆదివారం కిష్టయ్యపల్లి నుంచి ఏడుపాయల వనదుర్గ దేవాలయం వరకు పాదయాత్రను చేపట్టారు. పాదయాత్రలో భాగంగా నర్సింగరావు వెంకటేష్ మండల కేంద్రమైన జిన్నారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల బ్రహ్మేందర్, జిన్నారం గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి బృందం ఘనంగా స్వాగతం పలికి సన్మానిం చారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ పటాన్చెరువు నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభివృద్ధి పనులకు మరోసారి పట్టం కట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తయ్యేదెన్నడో?

- నిధులున్నా ప్రయోజనం శూన్యం..
- పదినెలలుగా ముందుకు సాగని పనులు
- నిరుపయోగంగా రైతుబజారు
- నోటీసులు అందజేసినా.. స్పందించని కాంట్రాక్టర్



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిపాల్టీలో ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనులు సుమారు ఏడాది నుంచి ముందుకు సాగడం లేదు. గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరైనప్పటికీ పనుల్లో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతున్నది. సుమారు ఏడాది క్రితం పనులు ప్రారంభించినప్పటికీ.. కేవలం పిల్లర్ల స్థాయి వరకే పని జరిగిందంటే పనుల్లో ఏ మేరకు ఆలస్యం జరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే పనులు ముందుకు సాగడం లేదని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.

జోగిపేట మున్సిపాల్టీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులకు గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి హరీశ్‌రావు, నాటి స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌తో కలిసి 2022లో శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులకు కోసం ఆనాడే ప్రభుత్వం రూ.2కోట్లను మంజూరు చేసింది. హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎల్ఎ కన్‌స్ట్రక్షన్ వారు ఈ నిర్మాణ పనులను చేపట్టి.. గుంతలు తీసి పిల్లర్ల స్థాయిలో నిర్మాణాలు ఆపేశారు. దాంతో 10 నెలలుగా పనులు నిలిచిపోయాయి. అలాగే సమీకృత మార్కెట్ నిర్మాణం పనుల్లో భాగంగా వెజ్, నాన్ వెజ్ విక్రయాలకు సంబంధించి 48 షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనుల్లో జాప్యం..

ఏడాది కాలంలో పూర్తి చేయాల్సి ఉండగా.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు నిలిచిపోయాయి. దాంతో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ చిన్న షెడ్లలో వెజ్, నాన్‌వెజ్ అమ్మకాలు విక్రయాలు జరుగుతున్నాయి. వ్యాపా రులకు మార్కెట్ నిర్మాణం చేయించాలన్న ఉద్దేశంతో అప్పట్లో నిధులను మంజూరు చేశారు. పనులు ముందుకు సాగకపోవడంపై అధికారుల పై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో పూర్తికాని పనులు కొత్త ప్రభుత్వంలోనైనా పాలకులు, ఉన్నతాధి కారులు పూర్తి చేసేలా చర్యలుతీసుకోవాలని కోరుతున్నారు.

వినియోగానికి నోచుకోని రైతుబజార్..

కూరగాయల విక్రయాలను జరపుకునేందుకు వీలుగా జోగిపేటలోని ప్రభుత్వాస్పత్రి పక్కన నాలుగేళ్ల క్రితం రైతు బజార్‌ను నిర్మించారు. అప్పటి నుంచి అందులో క్రయ, విక్రయాలు జరగలేదు. ఇందులో 15 దుకాణాల సముదాయాన్ని, 120 వరకు షెడ్లను నిర్మించారు. కూరగాయల విక్రయదారులు రైతు బజార్లో విక్రయాలు జరపేందుకు కూడా ముందుకు రావడం లేదు. ప్రభుత్వం స్పందించి సమీకృత మార్కెట్ నిర్మాణం పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. మార్కెట్ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తుండడంపై సదరు కాంట్రాక్టరుకు గతంలో నోటీసులు జారీ చేయడంతో పాటు పనులను మధ్యలోనే వదిలేయడంపై మరో కాంట్రాక్టర్‌తో పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసే లా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వనభోజనాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-డి పరిధిలోని రీజియన్-7 నాలుగుజోన్‌లో జాయింట్ జోనల్ సోషల్ ఆధ్వర్యంలో కావలంపేటలోని మీర్ మొహినోద్దీన్ ఫార్మ్ హౌస్ వద్ద ఆదివారం కార్తీక వన భోజనాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబూరావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాన్సర్ బాధితుడి కుటుంబానికి రూ.3,51,000 అందజేశారు. అనంతరం వనభోజనాల్లో భాగంగా కుటుంబ సభ్యులకు, పిల్లలకు ఆటల, పాటల పోటీలు, సాంస్కృతిక పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 1వ జోన్ చైర్మెన్ ఆశా చింతపల్లి, గవర్నర్ గంధాని శ్రీనివాస్, ప్రథమ,ద్వితీ వైస్ గవర్నర్లు పంపాటి నగేశ్,అమర్నాత్ రావ్ లతో పాటు జోన్ చైర్మెన్లు వెంకటేశ్వర్లు,వీర్ కుమార్ గౌడ్, స్థానిక హెూమ్ క్లబ్ సంగారెడ్డి ఆదర్శ జోన్ చైర్మెన్ గుమ్మడిదల వెంకన్న ,రీజియన్ కార్యదర్శి ఇ.వి.రమణ,డిస్ట్రిక్ట్ చైర్మెన్లు పద్మావతి, పి.రాములు గౌడ్, విజయేందర్ రెడ్డి, సంగారెడ్డి ఆదర్శ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు సాగాలి



నవతెలంగాణ-కొండాపూర్

ఒక లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు సాగితే.. వెలుగు నిచ్చే సూర్యుడిలా ప్రకాశించ వచ్చని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి జిల్లా కేబినెట్ జైన్ సెక్రటరీ కటకం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం విజయవాడలోని గాయత్రి ప్రకాశం ఐకాన్‌లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేసినట్టు చెప్పారు. తాను అంచలంచెలుగా ఎదుగుతూ ఇంటర్నేషనల్ స్థాయికి చేరుకున్నట్టు చెప్పారు. పట్టణ ఆర్యవైశ్యుల కుటుంబంలో ఎవరు చనిపోయినా.. అంత్యక్రియల అనంతరం భోజనాలు పంపే కార్యక్రమం చేపట్టామని.. అప్పటి నుంచి అదే ఆనవాయితీగా వివిధ సేవా కార్యక్రమాలు కొన సాగుతు న్నాయన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా పదవి బాధ్యత అవకాశం కల్పించిన చంద్ర శ్రీధర్, పల్లూరి ప్రకాష్, ప్రదీప్, విద్యాసాగర్, నరేంద్ర, లక్ష్మణ్, గవర్నర్ భానూరి నర్సింలు కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేదలకు ఆరోగ్య శ్రీ ఓ వరం



నవతెలంగాణ-జహీరాబాద్

నిరుపేద కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ఓ వరం లాంటిదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించి.. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10లక్షల పెంపు కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆరోగ్య శ్రీకి సంబంధించిన సమాచారాన్ని కమ్యూనిటీ వైద్యశాలతోపాటు పీఎస్‌ఈలో కూడా ఏ ఏ వైద్యశాలల్లో.. ఏఏ చికిత్సలు చేస్తారో వివరాలను వారి ఫోన్ నెంబర్లతో పాటు పొందుపరచాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు స్రవంతి అరవింద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, బాబి, మూవీస్, యూనివర్స్, అబ్దుల్లా, మూతిరామ్, ఎంపీపీలు, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే ఫోటోలు లేకపోవడంతో ఆందోళన..

ఆర్టీసీ, వైద్యశాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్య క్రమంలో వేదిక వద్ద నెలకొల్పిన బ్యానర్ పై ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావుల ఫోటోలు లేకపోవడం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ విషయమై తమకేమీ తెలియదని.. జిల్లా అధికారులు పంపించిన బ్యానర్లను కట్టినామని అధికారులు తెలపడంతో ఆందోళనకు దారితీసింది. దాంతో కమ్యూనిటీ వైద్యశాల సుపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కల్పించుకొని ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్ రావుల ఫోటో స్టిక్కర్లను బ్యానర్ పై అతికించడంతో కార్యక్రమం సజావుగా సాగింది. కార్యకర్తలు ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే మాణిక్‌రావు పలుమార్లు కార్య కర్తలకు విజ్ఞప్తి చేయడంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.

మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

మహిళలమణుల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలో మహాలక్ష్మి పథకాన్ని లాంచనంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మంచి చేసే పథకాలను, కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుం దన్నారు. ప్రభుత్వాలు మారినంత మాత్రాన అధికారి కార్యక్రమాల సమాచారాన్ని స్థానిక ప్రజాప్రతినిధులకు ఇవ్వడంలో జాప్యం ఉండకూడదని సూచించారు. మహి ళలకు ఉచిత బస్సు సౌకర్యం మూలంగా ఆటో రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉత్పన్నమవుతాయని, ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ ప్రభాకర్, డీఆర్‌డీ ఏపీడీ శ్రీనివాసరావు, ఆసుపత్రి ముఖ్య అధికారి వసుం ధర, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్లు తుమ్మల పాండురంగారెడ్డి, రోజా బాల రెడ్డి, లలితా సోమి రెడ్డి, వైస్ చైర్మెన్లు నరసింహా గౌడ్, రాములు గౌడ్, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కమిటీ చైర్మెన్ కుమార్ గౌడ్, సీని యర్ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఖేడ్ ప్రభుత్వాసుపత్రిలో 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించేందుకు చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఎంపిక చేసిన అన్ని ఆసుపత్రుల్లో వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది పేదలకు మంచి వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, డీఎస్పీ వెంకటరెడ్డి, డాక్టర్ వెంకటలక్ష్మి, జిల్లా నాయకులు ఎంపీపీ చాంది భాయ్ రామ్చందర్ చౌహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆనంద్ స్వరూప్ షట్కర్, ఉప ఫ్లోర్ లీడర్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు హనుమాన్లు, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే 'మహాలక్ష్మి' పథకాన్ని నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. మహిళాలతో పాటు కలిసి బస్సులోనే కొంతదూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని.. అధికారంలోకి వచ్చిన రెండ్రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. నియోజకవర్గంలోని మహిళలందరూ ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారం చేయడానికి మేమున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, కౌన్సిలర్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, ఎంపీపీ రమేష్ చౌహన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వినోద్ పటేల్ ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ లింగయత్ వన భోజనాల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగారెడ్డి

కలబ్‌గుర్ మంజీరా డ్యామ్ శివాలయ ఆవరణంలో వీరశైవ లింగయత్ అధ్వర్యంలో ఆదివారం వన భోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ హాజరై మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో వీరశైవ లింగాయత్ ఏకగ్రీవ తీర్మానం చేస్తూ తనకు మద్దతిచ్చారని.. ఈ సందర్భంగా వారందరికీ శిరస్సు వంచి నమస్కారాలు తెలిపారు. వారికి ఏ సమస్యా వచ్చినా.. పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వ రప్ప, జిల్లా కార్యదర్శి మల్లిఖార్జున్ పటేల్, శివ కుమార్, రాజు, ధనుంజయ్, రాజేశ్వర్ స్వామి, సీడీసీ చైర్మెన్ బుచ్చిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, కొత్తపల్లి శ్రీకాంత్, శ్రావణ్ రెడ్డి, చక్రపాణి, వాజీద్, వీరశైవ లింగాయత్ సభ్యులు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు





నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు ప్రణీత్ పనోరమ కాలనీలో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతీ ఇంటికి మంచినీరు అందించాలన్న లక్ష్యంతో రూ.100 కోట్లతో ఇప్పటికే ఐదు రిజర్వాయర్లను నిర్మించామన్నారు. ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేస్తూ మంచినీటిని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వార్డు కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, సర్పంచ్ కృష్ణ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నేడే జీవన్ముక్త రథోత్సవం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అంతారం గ్రామంలో వెలసిన జీవన్ముక్త రుక్మిణి పాండురంగ దేవాలయ ఉత్సవాల్లో భాగంగా నేటి(సోమవారం) సాయంత్రం రథోత్సవ కార్యక్రమం ఉంటుంది. ఇక్కడ ప్రతి ఏట జరిగే రథోత్సవం అందరికి కనుల విందు చేస్తుంది. ఈ రథాన్ని ఏర్పాటు చేయడానికి కొన్ని రోజుల ముందు నుంచే సామాగ్రిని సిద్ధపరుస్తారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు కదిలి వస్తారు. ఆలయ పీఠాధిపతి బాలరాజ్ మహారాజు ఆధ్వర్యంలో ఇక్కడ నిత్యంశాశ్వత పూజలు, అర్చన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
సోమవారం | 11 డిసెంబరు 2023 | www.navatelangana.com

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



ప్రతి ఒక్కరికి కళ్లు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు కంటిని జాగ్రత్తగా చూసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కల్లకల్ గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ సూచించారు. ఆదివారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో మేడ్చల్‌లోని ఆక్సివిజన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 156 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 25 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరం ఉందని గుర్తించారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు మిడతనపల్లి సురేష్, అజహర్ అలీ, సిబ్బంది సౌజన్య, సైఫ్ అలీలతోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో దీపోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి





పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక వనభోజనం సందర్భంగా 1983-84 పూర్వ విద్యార్థుల మిత్రబృందం కుటుంబ సమేతంగా స్వామివారికి అభిషేకం చేసి, దీపోత్సవం, వన భోజన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గంట శివయ్య, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి పృథ్వీరాజ్, సభ్యులు కనిగిరి శంకర్, చిలుకూరి రవీందర్, నర్సింగ్ రావు, రజనీకాంత్, శ్రీశైలం, నందీశ్వర్, వీరేశం, రవీందర్, సంగుశెట్టి, సింగారం కృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యధావిధిగా ప్రజావాణి

కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల-2023 నిర్వహణ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశామని తెలిపారు. ప్రస్తుతం శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున సోమవారం నుంచి ప్రతివారం యధావిధిగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుంచి ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ వినతులను అధికారులకు అందజేసి పరిష్కారం పొందాలని సూచించారు.

గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రమాదవశాత్తు బైకును కారు ఢీకొట్టిన ఘటనలో తీవ్ర గాయాలై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి ఆదివారం మృతి చెందారు. హవేలీ ఘనపూర్ ఏఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం బిక్కనూరు తండాకు చెందిన ధనావత్ గంగారాం (34) శనివారం సాయంత్రం మెదక్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా సుల్తాన్ పూర్ గేటు సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గంగారాంకు తీవ్ర గాయాలు కాగా మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రాజు తెలిపారు

మద్యం మత్తులో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామానికి చెందిన కమ్మరి నర్సింలు (52) మద్యం మత్తులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం ఉదయం 11 గంటలకు మద్యం మత్తులో నర్సింలు తన ఇంటిలోని దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు. మృతుడు నర్సింలకు భార్య అనిత, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.

చెరువులో పడి యువకుడు మృతి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గడిమిచెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే నిజాంపేట గ్రామానికి చెందిన కుమ్మరి రాజు (30) గత మూడు రోజుల నుంచి కనిపించడం లేదని అతని తల్లిదండ్రులు తెలిపారు. ఆదివారం తెల్లవారి చెరువులో శవమై తేలినాడని కుటుంబీకులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు

టీఎస్‌సీఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా మల్లేశం

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట



పెద్ద శంకరంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎకనామిక్స్ అధ్యాపకులుగా పనిచేస్తున్న పాక మల్లేశంను మెదక్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ ప్రకటించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కొరకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన పట్ల విశ్వాసం ఉంచి తనను జిల్లా అధ్యక్షుడిగా నియుంచినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బరగెల నారాయణకు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోంటీ రవికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేసిన యజమాని

- నెలల తరబడి అద్దె బకాయి
- దవాఖానాకు వచ్చే కార్మికులకు ఇబ్బందులు
- దగ్గరలో ఎక్కడాలేని డిస్పెన్సరీ



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నెలల తరబడి అద్దె బకాయిలు ఉండడంతో ఈఎస్ఐ డిస్పెన్సరీకి ఇంటి యజమాని తాళం వేశాడు ప్రతి నిత్యం అధిక సంఖ్యలో కార్మికులు వచ్చే డిస్పెన్సరీకి తాళం వేయడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దగ్గరలో ఎక్కడా డిస్పెన్సరీ అందుబాటులో లేక పోవడంతో గత మూడు రోజులుగా డాక్టర్లు వచ్చి బయటే ఉంటూ కార్మికులను హైదరాబాద్ ఈఎస్ఐకి రెఫర్ చేస్తున్నారు. ఈ సంఘటన తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతరాజ్‌పల్లిలో జరిగింది. వివరాల ప్రకారం గతంలో శివ్వంపేట మండలం శభాష్‌పల్లిలో గల సత్యం స్పిన్నింగ్ మిల్ ఉండడంతో అక్కడ వందలాది మంది కార్మికులు ఉన్నారు. అక్కడ ఈఎస్ఐ డిస్పెన్సరీని మంజూరు చేశారు. కాగా కొన్ని సంవత్సరాల క్రితం సత్యం స్పిన్నింగ్ మిల్ మూతపడడంతో అక్కడి డిస్పెన్సరీని గత పది సంవత్సరాల క్రితం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతరాజ్‌పల్లికి తరలించి ఏర్పాటు చేశారు. కాగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఈఎస్ఐ డిస్పెన్సరి తూప్రాన్, మనోహరాబాద్, శివ్వంపేట, చేగుంట తదితర మండలాలలో ఉన్న వందల సంఖ్యలో ఉన్న పరిశ్రమల కార్మికులకు అందుబాటులో ఉంది. ప్రతి నిత్యం అధిక సంఖ్యలో కార్మికులు డిస్పెన్సరీకి వచ్చి వైద్య సేవలను పొందుతున్నారు. కాగా తూప్రాన్‌లో ఏర్పాటు చేసిన ఈఎస్ఐ డిస్పెన్సరి ఒక్కటి మాత్రమే కార్మికులకు అందుబాటులో ఉంది. తూప్రాన్ డిస్పెన్సరీ మినహా చుట్టు పక్కల ఎక్కడ కూడా డిస్పెన్సరీ అందుబాటులో లేదు, అందువల్ల మేడ్చల్, పటాన్‌చెరు లాంటి దూర ప్రాంతాలకు వెల్లాల్సి ఉంటుంది. అక్కడ కూడా లేకుంటే కేవలం ఈఎస్ఐకి మాత్రమే వెల్లాల్సి ఉంటుంది. చిన్న చిన్న వైద్య సేవల కోసం రోజుల తరబడి ఈఎస్ఐకి వెల్లలేని పరిస్థితి కార్మికులది. అలాంటి తూప్రాన్ డిస్పెన్సరీకి గత 19 నెలలుగా అద్దె ఇవ్వడం లేదు. ఇక్కడ డిస్పెన్సరి ఏర్పాటు చేసి పది సంవత్సరాలు కావస్తుందని ఇంత పెద్ద ఇంటికి కేవలం 9.800 రూపాయల అద్దె మాత్రమే ఇస్తున్నారని ఇంటి అద్దెను పెంచాలని ఇంటి యజమాని ప్రతాప్‌రెడ్డి అనేక మార్లు అధికారులకు తెలియజేశారని తెలిపారు. అయినప్పటికి ఇంటి అద్దె పెంచడం మానేసి కనీసం ఉన్న ఇంటి అద్దెను కూడా సమయానికి ఇవ్వడంలేదని యజమాని తెలిపారు. తమకు పెండింగ్‌లో ఉన్న ఇంటి అద్దెను ఇవ్వడంతో పాటు అద్దెను పెంచాలని తెలుపుతూ గత మూడు రోజుల క్రితం డిస్పెన్సరీకి తాళం వేసినట్టు తెలిపారు. దాంతో గత మూడు రోజులుగా డాక్టర్లు వచ్చి ఎండలోనే కార్మికులకు వైద్య సేవలను అందిస్తూ కేవలం మందుల చీటి మాత్రమే రాసి ఇస్తున్నారు. మందులు ఇవ్వడానికి కూడా అవకాశం లేకుండా డిస్పెన్సరీకి తాళం వేసి ఉండడంతో మందులు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆత్మరక్షణకు కరాటే చాలా ముఖ్యం

- మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



చిన్ననాటి నుంచే చదువుతోపాటు దేహదారుఢ్యాన్ని సాధించే విధంగా కరాటే శిక్షణను పొందాలని ఆత్మరక్షణకు కరాటే ఎంతో ముఖ్యమని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో చోటోఖాన్ కరాటే తరగతులను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణలో నైపుణ్యాన్ని సాధించిన విద్యార్థులకు బెల్టులను మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే ఆత్మరక్షణ కోసం కరాటేలో శిక్షణను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూరుగుపల్లి దుర్గారెడ్డి, శివగోని పెంట గౌడ్, చోటో ఖాన్ మాస్టర్ రంగు గణేష్ గౌడ్‌లతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని సేవల కన్నా దేవుని సేవనే గొప్ప

- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

నవ తెలంగాణ-చిలిపిచేడ్



అన్ని సేవల కన్నా దేవుని సేవనే గొప్పదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మండలంలోని గంగారంలో దక్షిణ ఇండియా సంఘం మెదక్ అధ్యక్ష మండలం చిట్కుల్ ఫస్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన గృహ ప్రతిష్ఠ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫస్టారెట్ కమిటి సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ అన్ని మతాలు, కులాలను గౌరవిస్తేనే బాగుంటుందని, అందరం కలిసిమెలిసి సోదరభావంతో ఉండాలన్నారు. మానవసేవే మాధవసేవ మనం నమ్ముకున్న ప్రజలకు సేవ చేస్తే ఎంతో పుణ్యమని, మీ అందరి ఆశీర్వాదంతో విజయం సాధించామన్నారు. చర్చికి కాంపౌండ్ వాల్ కావాలని అడగ్గా తప్పకుండా మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమతబాబు, మాజీ సర్పంచ్, మండల సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, విజయమ్మ, రేవ భాస్కర్, సామెల్, సంజీవ్, రవీందర్, ప్రవీణ్, మండలానికి చెందిన సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మద్దూరు

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సమావేశానికి హాజరయ్యే అధికారులు నివేదికలతో రావాలన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు.

మహాలక్ష్మి పథకం ప్రారంభం

నవతెలంగాణ-విలేకర్లు

పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి) కార్యక్రమాన్ని శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి మాటాడుతూ ప్రస్తుతం ఉన్న రూ.5 లక్షల పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మహాలక్ష్మి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జహీరాబాద్ బస్టాండ్ ఆవరణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపు, మహాలక్ష్మి పథకాలను జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, మహిళలు పాల్గొన్నారు. నారాయణఖేడ్ రాజీవ్ చౌక్ వద్ద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి), నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి ఆవరణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కార్యక్రమాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి కొత్త బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, నిర్మలా జయప్రకాష్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆటో టాటా ఏసీ ఢీకొని ఇద్దరు మృతి

పొట్టకూటికోసం వెళ్లి.. కానరాని లోకాలకు

నవతెలంగాణ-జగదేవపూర్



కూలి పనులకు వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో ప్యాసింజర్ ఆటో, టాటా ఏసీ ఆటోలు ఢీకొనడంతో ఇద్దరు కూలీలు మృతి చెందగా, పదిమందికి తీవ్ర గాయాలైన సంఘటన జగదేవపూర్ మండలం మునిగడప గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కొమురవెల్లి మండలం గురవన్నపేట గ్రామానికి చెందిన 12 మంది మహిళా కూలీలు ఆటోలో ఆదివారం ఉదయం జగదేవపూర్ మండలం గొల్లపల్లి, బీజీ వెంకటాపురం గ్రామానికి చెందిన రైతుకు పత్తి తీయడానికి వచ్చారు. కూలి పనులు ముగించుకొని ఆటోలో తిరిగి గురువన్నపేటకు వెళుతున్న క్రమంలో మునిగడప దాటగానే తొక్కుడు బండల సమీపంలో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ ఆటోను ఢీకొట్టడంతో శిరీష (16), జయమ్మ (60) కూలీలు అక్కడక్కడే దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో మరో పదిమంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గురవన్నపేట గ్రామస్తులు మృతుల కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన వారిని చూసి బోరున విలపించారు. విషయం తెలుసుకున్న జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్ ఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మంత్రి దామోదర్‌కు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజ నర్సింహను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అహ్మద్, సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ కార్యదర్శి సుందరాంగుడు, ఆందోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పారం శివకుమార్‌లు సంగారెడ్డిలోని మంత్రి దామోదర్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. తాను నిరంతరం ప్రజల్లో ఉండి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని అంటూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లెందుకు మరింత కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి దామోదర్ సూచించారు.

వాసవి క్లబ్ అంతర్జాతీయ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా చంద శ్రీధర్

నవతెలంగాణ-సంగారెడ్డి



వాసవి క్లబ్ అంతర్జాతీయ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా సంగారెడ్డి పట్టణానికి చెందిన చంద శ్రీధర్ నియమితులయ్యారు. విజయవాడ పట్టణంలోని ఆయాన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు చంద శ్రీధర్‌తో అంతర్జాతీయ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా అంతర్జాతీయ అధ్యక్షులు రవిచంద్రన్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణానికి చెందిన ఆర్య వైశ్యులు, వాసవి క్లబ్ సభ్యులు చంద శ్రీధర్‌ను అభినందించారు

నేడు హుస్నాబాద్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టి సోమవారం హుస్నాబాద్‌కు రానున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని బస్వాపూర్ 1.30 గంటలకు, మధ్యాహ్నం హుస్నాబాద్ పట్టణంలో ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని, అంబేద్కర్ చౌరస్తాలో ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.

అన్నీ లెక్కలు తేలాకే రాజీనామా చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గంలో వివిధ నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న నాయకులు అన్ని లెక్కలు చూపించిన తరువాతనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పనులకు సంబంధించిన బిల్లులను మంజూరు చేసుకుంటున్నారని ఆరోపించారు. పనులు కాకున్నప్పటికీ పనులు అయినట్లుగా లెక్కలు చూపించి తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఏ ఒక్క బిల్లు కూడా అధికారులు మంజూరు చేయవద్దని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ బిల్లులు ఆపాలని, పనులు పూర్తయితే తప్ప ఒక్క పైసా కూడా చెల్లించవద్దని కోరారు. అధికారులు బీఆర్ఎస్ నాయకులకు స్పందిస్తే వారి పేరును ఆయా శాఖల మంత్రులు, సీఎంరేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్, ఎక్స్ మైనార్టీ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, నజ్జు ఫయాజ్ పాల్గొన్నారు.

'మహాలక్ష్మి' మహిళలకు వరం



నవతెలంగాణ దుబ్బాక/ దుబ్బాక రూరల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మీ పథకం మహిళలకు వరమని, ఉచితంగా రాష్ట్రం మొత్తం ప్రయాణించవచ్చని దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత అన్నారు. ఆదివారం దుబ్బాక బస్టాండ్లో మహాలక్ష్మి పథకాన్ని సిద్దిపేట ఆర్డీవో రమేష్ బాబుతో కలిసి ఆమె జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో ఎక్కిన మహిళలకు జీరో చార్జ్ టికెట్లను మహిళ ప్రయాణికులకు వారు అందజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ తీసుకు వచ్చిన మహాలక్ష్మి పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ప్రయాణానికి మహిళలకు తప్పనిసరి ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి, దుబ్బాక డిపో ఇన్చార్జ్ లింగం గౌడ్, బారాస నాయకులు రొట్టె రాజమౌళి గన్నె భూమిరెడ్డి, గుండెల్లి ఎల్లారెడ్డి, పల్లె రామస్వామి, పలువురు కౌన్సిలర్లు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ బండారి రామ్మోహన్



నవతెలంగాణ-చేర్యాల

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సెకండ్ ఎస్ఐ బండారి రామ్మోహన్ అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడూరు గ్రామంలో శనివారం రాత్రి పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ మూఢన మ్మకాలు నమ్మవద్దని, చిన్నచిన్న తగాదాలు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు, ఏటీఎం కార్డు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుం బ కలహాల గూర్చి, పేకాట ఆడడం వల్ల కుటుంబలో జరుగుఓతున్న పరిణామాలు, ఈమధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గూర్చి పాటల ద్వారా, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, రవీందర్, తిరుమల, పాటలు, నాటక రూపంలో ప్రజలను చైతన్య పర్చారు. చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్నే మార్చేస్తాయని ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దల తో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, పరిష్కారం కాని సమయంలో పోలీస్ స్టేషన్కు రావాలని సూచించారు. మనిషి కక్షలు కారుణ్యాలతో ఏ పని చేయ వద్దని, ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆలోచించి నిర్ణ యాలు తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ నర్ర ప్రేమ మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నంకు సమస్యల స్వాగతం

- పెండింగ్ సమస్యలను పరిష్కరించి ఇచ్చిన హామీలను నెరవేర్చుతారా?
- గౌరవెల్లి గండేపల్లి రిజర్వాయర్లు పూర్తిచేసి సాగునీరు అందిస్తారా?
- హుస్నాబాద్ నియోజకవర్గంలో జోరుగా చర్చ







నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ తాను ఇచ్చిన హామీలు, స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎంతవరకు నెరవేర్చగలరనే దానిపై జోరుగా చర్చ సాగుతోంది. ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న సమస్యలతో పాటు తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేయబోయే పనుల గురించి ఆయన ఇచ్చిన హామీలను నెరవేర్చగలరా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గండిపల్లి, రిజర్వాయర్ అసంపూర్తిగా ఉంది. దానికి ఇప్పటివరకు పైపులైన్ నిర్మాణం జరగలేదు. కేవలం కట్ట నిర్మాణం చేసి వదిలేశారు. పైప్లైన్ నిర్మాణంతో పాటు కాలువల తవ్వకాలు పూర్తి చేసి సాగునీరు అందించడంలో ముందుండి పనిచేస్తారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయినప్పటికీ దీనికి సంబంధించిన కాల్వల నిర్మాణం ఇంకా జరగలేదు. కాల్వల నిర్మాణం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించే చర్యలు వెంటనే చేపట్టాల్సి ఉంది. కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. పలు గిరిజన తండాలకు కొన్ని రోడ్లు పూర్తయినప్పటికీ మిగతా తండాలకు రోడ్డు సౌకర్యం సరిగా లేదు. నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో గ్రామాల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంది. ఆయా గ్రామాల్లో తాగునీటి సౌకర్యంతో పాటు రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థను మెరుగు పరచాల్సి ఉంది. అలాగే హుస్నాబాద్ కు మెడికల్ కళాశాల మంజూరు చేయిస్తానని, హుస్నాబాద్ లో ఆటోనగర్ ఏర్పాటు చేస్తానని, ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని, హుస్నాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తానని పొన్న ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ హామీలు ఎంతవరకు నెరవేరుతాయి అనేదానిపై చర్చ జోరుగా సాగుతోంది. కేవలం ఎమ్మెల్యేగానే కాకుండా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా కూడా నియామకమైనందున నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాడనే ఆశలో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు. అటు మంత్రిగా ఇటు ఎమ్మెల్యేగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉంది. కేబినెట్ మంత్రిగా ఉన్న పొన్నంకు ఇవన్నీ సాధ్యమయ్యేనా అనే చర్చ కూడా జోరందుకుంది. మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు పొన్నం ప్రభాకర్ ఎంతవరకు న్యాయం చేకూర్చగలరని, ఈ ప్రాంతాన్ని ఎంతవరకు అభివృద్ధి చేస్తారని, యువతకు ఎలాంటి ఉపాధి అవకాశాలను కల్పిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధిని సాధించి ప్రజలందరూ ఎలాంటి సమస్యలు లేకుండా ఉంటారని, నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం



నవతెలంగాణ-గజ్వేల్

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ముదిరాజ్ సంఘం నాయకులు గుంటుక శ్రీనివాస్, చింత శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో తొమ్మిదో వార్డులో చింత స్వామి అనారోగ్యంతో చనిపోవడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా ఆదుకుంటామని వారన్నారు. ముదిరాజ్ కులస్తులు అందరూ ముందుకు రావాలని చింత స్వామి కుటుంబాల ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పిట్ల అంజనేయులు చింత శ్రీనివాస్, కొట్టాల శ్రీనివాస్ గుంటుకు రమేష్, గుంటుకు కుమార్, మామిడి కృష్ణ తదితరులు ఉన్నారు.

పాదయాత్ర ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

కార్తీకమాసం వనభోజనాలకు గజ్వేల్ నుంచి కోమటిబండ వరకు వైష్ణవులు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఆదివారం ఈ కార్యక్రమానికి గజ్వే ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ సంతోషిమాత, సత్యనారాయణ స్వామి సహిత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుండి కోమడిబండ మిషన్ భగీరథ ట్యాంకు వద్ద ఉమా సంగమేశ్వర స్వామి క్షేత్రం వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. కార్తీక మాస వన భోజనాల కార్యక్రమానికి పాదయాత్రగా వెళ్ళడం అభినందనీయమన్నారు. శివుడికి అభిషేకం, తులసీదాత్రి నారాయణ పూజ, కార్తీక మాస వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను చెప్పారన్నారు.ఈ వన బోజనాల్లో పాల్గొంటున్న వారికి అందరికీ దేవదేవుల్ల ఆశీర్వాదాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి రాజశేఖర్ శర్మ, ఉప్పల నరసయ్య కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్యులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

సరసమైన ధరలకే కార్పొరేట్ వైద్యం

- అందుబాటులో గజ్వేల్ పిడ్చెడ్ రోడ్డులో ఆర్వీఆర్ హాస్పిటల్
- అధునాతన టెక్నాలజీతో మాతా శిశు వైద్యం
- డాక్టర్ చాణుక్య



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అధునాతన సౌకర్యాలు, అతి తక్కువ రుసుంతో సామాన్యులకు గజ్వేల్లో ఆర్వీఆర్ హాస్పిటల్ అందుబాటులో ఉంది. రెండేళ్లుగా ఎంతో మంది మతా శిశువులకు హాస్పిటల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ ఆర్వీ చాణుక్య పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సాహితి రావు గర్భిణీ సంతాన సాఫల్య వైద్య నిపుణుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయి. ఆర్వీఆర్ హాస్పిటల్ ప్రజల అవసరాలకు చేరువలో ఉంచారు. గజ్వేల్లో వంద పడకల ఆసుపత్రికి ఎదురుగా పిడ్చెడ్ రోడ్డులో బహుళ అంతస్తులో ఈ ఆసుపత్రిని నిర్మించారు. సామాజిక సేవలో తమ హాస్పిటల్ సేవలు ఎన్నో రకాలుగా ప్రజలకు అందజేయాలన్నదే వారి లక్ష్యం. పేదవారికి చాలా తక్కువ రుసుంతో ఎక్కువ వైద్యం చేసి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నామని హాస్పిటల్ యాజమాన్యం చెబుతున్నారు. మాతా శిశు మల్టీస్పెషలిటీ ఆసుపత్రి అంటే అన్ని అధునాతన సౌకర్యాలు ఉన్న ఆసుపత్రి గా పేరు గాంచింది. ఆసుపత్రిలో బిపి, షుగర్, గుండె సంబంధిత, ఊపిరితిత్తులసమస్య, థైరాయిడ్, ఆస్తమా, అలర్జీతో పాటు 25 రకాల వ్యాధులకు చికిత్స చేస్తున్నారు. 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. డాక్టర్ చాణుక్య, సాహితి రావు, వైద్య సేవలు 24 గంటలు అందించడంలో ముందుండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు. అంతేకాకుండా ఆసుపత్రిలో ఎన్.ఐ.సి.యు, పి.ఐ.సి.యూ, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, ఫొటో థెరపీ, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ, ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయి. 24 గంటలు వైద్య సదుపాయం అంబులెన్స్ అందుబాటులో ఉంచారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించే దిశగా ఆర్వీఆర్ హాస్పిటల్ గజ్వేల్లో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది.

పేదలకు వైద్యం చేయడమే మా లక్ష్యం

గజ్వేల్ పరిసర ప్రాంతాల వారికి ఆర్వీఆర్ హాస్పిటల్లో అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాం. తక్కువ రుసుంతో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నాం. చిన్నపిల్లలకు అన్ని సమస్యలపై వైద్య సదుపాయం అందుబాటులో ఉంచాం. అత్యాఆధునిక ఆపరేషన్ థియేటర్తో ఎమర్జెన్సీ క్యాజువాలిటీ ఏర్పాటు చేశాం. 2డికో ఎక్రే, యు ఎస్ జి,ఈ ఈజీ, ఆడియో మెట్రి సదుపాయం అందుబాటులో ఉంది. విష జ్వరాలు, నిమోనియా, పుట్టుపక్కలకు ఫొటో తెరపై చేస్తున్నాం. మా హాస్పిటల్కు వచ్చిన వారికి బిల్లు కోసం కాకుండా వారి ఆరోగ్య సమస్య తెలుసుకొని కావాల్సిన వైద్యం అందించడం మా ప్రత్యేకత.



- డాక్టర్ చాణుక్య

ప్రత్యేక వైద్య సదుపాయాలు : సాహితి రావు

గర్భిణులకు అన్ని రకాల చెకప్లు, వైద్య సదుపాయం ఆర్వీఆర్లో అందుబాటులో ఉన్నాయి. గర్భిణులకు రక్తహీనత, ఉమ్మనీరు తగ్గిపోవడం, తెల్లబట్ట, మూత్రంలో మంట, నెలసరి సమస్య, గర్భసంచి క్యాన్సర్ వంటి సమస్యలకు ప్రత్యేక వైద్యం చేస్తున్నాం. స్త్రీలకు సంబంధించిన అన్ని సమస్యలకు వైద్య సదుపాయం ఉంది. బిపి, షుగర్, థైరాయిడ్ సమస్యలు ఎక్కువగా ఉన్న గర్భిణులకు వైద్యం చేస్తున్నాం. వెంటిలేటర్, హైఫ్లో ఆక్సిజన్, అన్ని రకాల వైద్య సదుపాయాలు ఉన్నాయి. సంతాన సాఫల్య సౌకర్యం 24 గంటలు అందుబాటులో ఉంది. గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు ఆర్వీఆర్ మాతాశిశు హాస్పిటల్స్ సేవలు వినియోగించుకోవాలి.





కాంగ్రెస్‌లో చేరిన సిద్దిపేట బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వహీద్ ఖాన్ ఆదివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్లో చేరినట్లు సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లోని పొన్నం ప్రభాకర్ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్షద్, పూజల గోపి కృష్ణ, మున్నా, ఇమ్రాన్, సృజన, రితేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కోలుకోవాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మర్కుక్

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు త్వరగా కోలుకోవాలని ఎర్రవల్లి బీఆర్ఎస్ శ్రేణులు సర్వమత ప్రార్థనలు చేశారు. ఆదివారం గ్రామంలోని సత్య సువార్త సంఘం ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, గ్రామ దేవత పోచమ్మ కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఇటిక్యాల గ్రామ మసీదులో ముస్లింలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరాజు, బిక్షపతి మాట్లాడుతూ పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి సేవలందించి నేడు తుంటికి గాయమై ఆసుపత్రిలో చేరడం బాధాకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో నాయకులు దాసు, ప్రభాకర్, విజయ్, అన్వర్, సుధాకర్, యాదగిరి, నవీన్, శ్రీధర్, రాజు, తదితరులున్నారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన ఎర్ర బచ్చల కవిత, పద్మయ్య కూతురు వివాహానికి యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చిలుకూరి రమాకాంత్ రెడ్డి, వద్యానం శ్రీకాంత్ కలిసి ఆదివారం రూ.10,116 సాయం అందించారు. మాజీ సర్పంచ్ బొమ్మ గాని శివయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నలుసాని రాజిరెడ్డి, పుల్లూరి రాజు, అందే సురేష్, గూళ్ళ రాజు, కొరెడ్ల రఘునందన్ రెడ్డి, ఈరి నరేష్, ఒగ్గు రమేష్, గుండ్రెడ్డి శ్రావణ్ కుమార్ అందే సురేష్ దుబాయ్ ఎర్ర బచ్చల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన గాజే యాదయ్య(70) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, సర్పంచ్ అశోక్తో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, నాయకులు ఏగొండ, రమేష్, గంగాధర్, రాజు, అనిల్ తదితరులున్నారు.

మానకొండూర్ పుడమి రుణం తీర్చుకోలేనిది

- ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
- రేగులపల్లి వద్ద భావోద్వేగానికిలోనై పుడమికి నమస్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్ని జన్మలెత్తినా మానకొండూర్ పుడమి రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ భావోద్వేగానికి లోనయ్యారు. ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి నియోజకవర్గానికి విచ్చేసిన కవ్వంపల్లి సత్యనారాయణకు ఆదివారం మండల పరిధిలోని రేగులపల్లి గ్రామ స్టేజ్ వద్ద రాజీవ్ రహదారిపై బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా, టపాసులు కాల్చి పుష్పగుచ్చాలు అందిస్తూ.. పూలమాలలు వేస్తూ.. శాలువాలు కప్పి.. గజమాలతో ఘన స్వాగతం పలికారు. శాసనసభ ఎన్నికల్లో అపూర్వ మెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నుకుని పదేండ్ల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వాములైన నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని రేగులపల్లి గ్రామ స్టేజ్ వద్ద ఎమ్మెల్యే సత్యనారాయణ పుడమికి నమస్కరించారు.

కవ్వంపల్లికి ఘన స్వాగతం పలికిన సీపీఐ నాయకులు

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారిగా మానకొండూర్ నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామం స్టేజ్ వద్ద సీపీఐ మండల నాయకులు కాంగ్రెస్ నాయకులతో కలిసి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు.

శుభకార్యాలకు హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణ హౌసింగ్ బోర్డ్ కాలనీలో అంగన్వాడీ టీచర్ వనిత, 24వ వార్డుకు చెందిన తాటి రమేష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అరుణ్ కుమార్ కుమార్తె అయాన్సిక మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.

ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఆదివారం ఆస్పత్రిలో ఆయన మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టితో గతంలో రూ.రెండు లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. గజ్వేల్ ఆస్పత్రి ఇన్చార్జి డాక్టర్ కిరణ్ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఆరోగ్యబీమా కింద రూ.పది లక్షల వరకు వైద్యం అందుతుందన్నారు. జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, ఆసుపత్రి ఆర్ఎంఓ డా.రాము, డాక్టర్ రాజేష్, కౌన్సిలర్లు వంటేరు గోపాల్ రెడ్డి, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి నక్క రాములు గౌడ్, ఆసుపత్రి ఆరోగ్యశ్రీ సిబ్బంది వెంకట్ రెడ్డి, నర్సింలు, నరేందర్, గంగల సురేందర్, పి సంతోష్, మహేందర్ పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలు కొనసాగించాలి



నవతెలంగాణ కొండపాక

కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన ఇద్దరు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారు. వారికి గత ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులను ఎండి దస్తగిరికి రూ.22,500, నాగపురి యాదయ్యకు రూ.22,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం అందజేశారు.